:: " శ్రీమద్భగవద్గీత " - కార్యక్రమ ముగింపులో ... :: (25.12.2020)

**01.** పల్లవి : అని యానతిచ్చె కృష్ణుడర్జునునితో !
విని యాతని భజించు వివేకమా !! !! అని యానతిచ్చె !!

**02.** చరణం : భూమిలోను చొచ్చి సర్వభూత ప్రాణులనెల్ల !
దీమసాన మోచేటి దేవుడ నేను !
కామించి సస్యములు కలిగించి చంద్రుడనై !
తేమల పండించేటి దేవుడ నేను !! !! అని యానతిచ్చె !!

**03.** చరణం : దీపనాగ్నినై జీవదేహముల అన్నములు !
తీపుల నరగించేటి దేవుడ నేను !
ఏపున నిందరిలోని హృదయములోన నుందు !
దీపింతు తలపు మరపై దేవుడ నేను !! !! అని యానతిచ్చె !!

**04.** చరణం : వేదములన్నిటిచేత వేదాంతవేత్తలచే !
ఆది నే నెరగతగిన ఆ దేవుడను !
శ్రీదేవితో గూడి శ్రీ వేంకటాద్రి మీద !
పొదైన దేవుడను భావించ నేను !! !! అని యానతిచ్చె !!

- - -